విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 13, ఫిబ్రవరి 2024 4 పేజీలు

వైసీపీ నుంచి టీడీపీలో చేరిన చెన్నాయపాలెం గ్రామస్తులు

- ఏఎంసి చైర్మన్ కు షాక్ ఇచ్చిన ప్రజానీకం

విశాలాంధ్ర- కావలి : రూరల్ మండలం చెన్నాయపాలెం గ్రామం నుండి పెద్ద ఎత్తున వైసీపీ నేతలు విచ్చేసి సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కావ్య క్రిష్ణారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. చౌటూరి పాపయ్య, మాజీ వైస్ ప్రెసిడెంట్ తుళ్లూరి వెళ్ళమ్మ, వార్డు మెంబర్ కొల్లా మల్లిఖార్జున, చౌటూరి లక్ష్మయ్య, పరుసు వెంకయ్య, తుమ్మల మల్లిఖార్జున, పంతంగి వెంకయ్య, ముప్పాళ్ల శివ, ముప్పాళ్ల అరుణ, ముప్పాళ్ల తిరుపతమ్మ, పంతంగి మౌనిక, ముప్పాళ్ళ శీనయ్య, తుళ్లూరు రాజేశ్వరి, దద్దల

2

కుటుంబాలు కుటుంబాలు తెలుగుదేశంలో చేరిక

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం అన్నగారి పాలెం పంచాయితీ పూలదరువు గ్రామంకు చెందిన పలు కుటుంబాలు వైసీపీని వీడి సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి తెలుగుదేశం పార్టీ రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కావలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కావ్య క్రిష్ణారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. గ్రామ మాజీ వార్డు మెంబర్ కాకి పుష్పమ్మ, గ్రామ పెద్ద అరగల సీనయ్య, కాకి నాగేశ్వరరావు, అరగల లక్ష్మీనారాయణ, గల్లా రమణమ్మ, అరగల ఆదిలక్ష్మమ్మ, కాకి శారదమ్మ, గల్లా జయశ్రీ, భారతి, దాసరి పేరమ్మ, నెల్లూరు మమత, విడవలూరు లలిత, బుక్కి తులసమ్మ, జి. రమణమ్మ, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. కుటుంబాలు కుటుంబాలు చంద్రబాబు గారిని, నన్ను నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని క్రిష్ణారెడ్డి హామీ ఇచ్చారు. అందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి శ్రీనివాసులు, నెల్లూరు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి పెనుబాపల వెంకటేశ్వర్లు, వాయిల తిరుపతి, కాటంగారి వెంకట్రావు, అరగల జాలయ్య, కాకి మురళి, అరగల సుధ, నెల్లూరు రాజేష్, అరగల రవి, అరగల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

సిబిఐ క్లీన్ చిట్ ఇచ్చిన నాయకుడు నేనొక్కడినే ..మంత్రి కాకాణి

విశాలాంధ్ర-ముత్తుకూరు : రాష్ట్రంలో సిబిఐ క్లీన్ చిట్ ఇచ్చిన ఏకైక నాయకుడిని నేనేనని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ముసునూరు వారి పాలెం సచివాలయం పరిధిలోని పైనాపురం లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు, అలాగే విలేజ్ హెల్త్ క్లినిక్ ని కూడా ప్రారంభించారు. పైన పురం గ్రామంలోకి రాగానే రాష్ట్ర ఎన్నికల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నెల్లూరు శివప్రసాద్, సర్పంచ్ కావలి విజయ్ కుమార్ లు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాన్సర్ విగ్రహానికి మంత్రి పూలమాల వేశారు. అలాగే రెండు ఎకరాల 49 సెంట్లు సుమారు 54 లక్షల రూపాయలు ఖర్చు చేసి స్థానికులకు ఇంటిని స్థలాలు పట్టాలు ఆయన పంపిణీ చేశారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులు ఉన్నందున విలేజి హెల్త్ క్లినిక్ ను పైనాపురంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి పేదవాడికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించాలన్న ఉద్దేశంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష, కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు, అలాగే ఇంటింటికి మెడిసిన్ కార్యక్రమాన్ని కూడా త్వరలో ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను ఏర్పాటు చేసి వాటిని అమలు చేస్తున్నాయి ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమేనని ఆయన తెలిపారు. సర్వేపల్లి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఇటీవల తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నాడని, దుర్భాషలాడుతున్నాడని తెలిపారు. తమ ప్రభుత్వం ఆరోపణలు చేయలేని పరిస్థితిలో ఉన్న సోమిరెడ్డి కృష్ణపట్నం పోర్టులో టెర్మినల్ టెర్మినల్ చెన్నైకి తరలిపోతుందంటూ ప్రచారం చేస్తున్నాడని ఇందులో ఎలాంటి వాస్తవం లేదన్నారు. ఇప్పటికే తాము కంపెనీ యాజమాన్యంతోను, కేంద్ర ప్రభుత్వం తోను ఈ విషయంపై చర్చించడం జరిగిందని తిరిగి త్వరలో వ్యాపారాలు ప్రారంభమవుతాయని కంటైనర్ వ్యాపారం చేసేవారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. అనంతరం ముసునూరు వారి పాలెం లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మునుకూరు జనార్దన్ రెడ్డి తన పూర్వీకుల పేరుతో స్థలాన్ని దానంగా ఇచ్చిన స్థలంలో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని మంత్రి ప్రారంభించారు. అలాగే డ్రైనేజీ, సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని కూడా ఆయన ప్రారంభించారు. వ్యవసాయమార్కెట్ కమిటీ నిధులతో నిర్మించిన గోడౌన్ కూడా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరపు సుగుణ, జడ్పిటిసి సభ్యులు బందెల వెంకట రమణయ్య, ఎంపీటీసీ సభ్యులు శివ, సీనమ్మ, సర్పంచులు ఆలపాక సీనయ్య, అన్నాబత్తిన కృష్ణవేణి, మస్తానమ్మ, నాయకులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, మునుకూరు సుధీర్ రెడ్డి,చేం గారెడ్డి, కోదండరామిరెడ్డి, స్వీపారెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఈపూరు కోటారెడ్డి, పట్టపు రఘు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశం, రాష్ట్రం సమగ్రాభివృద్ధి..చేవూరుదేవకుమార్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోని18వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమం సిరివెళ్ళ.నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు..గతంలో ఎన్నడూ లేనివిధంగా నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రజల పట్ల వ్యవహరిస్తున్న పరిపాలన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.నలభై సంవత్సరాలకు పైగా తాను కలిగివున్న ఆపార రాజకీయ అనుభవంలో ఒకరినొకరు కేవలం వ్యక్తిగత దూషణలు విమర్శలతో రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి ఉచిత పథకాల పేరుతో ప్రజల్ని నాశనం చేసిన ఘనత దేశంలో ఏ రాష్ట్రాల్లో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార, ప్రతిపక్ష పార్టీల సొంతమని ఏద్దేవ చేశారు.రాష్ట్ర విభజన అనే సున్నితమైన అంశాన్ని ఆసరాగా చేసుకొని కేంద్ర బీజేపీ రాష్ట్ర టీడీపీ వైసీపీ పార్టీలు ప్రజల్ని మోసం చేసిన తీరును వివరించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తామన్న బీజేపీ ఇవ్వకుండా మోసం చేస్తే రాష్ట్రా అధికార ప్రతిపక్ష పార్టీలైన టీడీపీ వైసీపీ ప్రత్యేక హెూదా సాధించడం కోసం కేంద్రంతో పోరాడకుండా కేసులకు భయపడి ఒకరి తర్వాత మరొకరు ప్రత్యేక విమానాలు వేసుకొని మరీ మోడీ కాళ్ళ మీద పడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అలాగా ఆత్మగౌరవాన్ని మంటగలుపుతున్న తీరు హేయమని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఆంధ్రప్రదేశ్ అంటే అభివృద్ధి అనే తీరుగా అన్నీ రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు తీసుకువస్తే నేడు వైసీపీ టీడీపీ పార్టీల పరిపాలనలో దేశంలోనే అత్యంత అప్పులు కలిగిన రాష్ట్రంగా మాత్రమే కాకుండా చివరకు రాజధాని

2

ప్రజాక్షేత్రంలో ఎమ్మెల్యే మేకపాటి ముమ్మర పర్యటన

అభివృద్ధికి ప్రారంభోత్సవాలు, చేయబోయే పనులకు వాగ్ధానాలు

విశాలాంధ్ర-ఆత్మకూరు : ప్రజాప్రతినిధిగా ఎన్నికైన నాటి నుంచి నిత్యం ప్రజాక్షేత్రంలో ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలకు పరిష్కార మార్గా లను అన్వేషిస్తూ అవసరమైన అభివృద్ధి పనుల కోసం మాత్యుల నుండి ఉన్నతాధికారులను కలుస్తూ మనవాడిగా, మనందరి వాడిగా మారిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మళ్లీ ప్రజాక్షేత్రంలో పర్యటించేలా విజయీ భవ యాత్రకు శ్రీకారం చుట్టారు. ఆత్మకూరు నియోజకవర్గం ఏఎస్ పేట మండలం హసనాపురం నుండి ప్రారంభించిన విజయీభవ యాత్రను ప్రతి మండలంలో, ప్రతి పంచాయతీలో ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. విజయీభవ యాత్రలో ప్రజలు గత ఐదు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి జగనన్న అందచేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో పాటు శాసనసభ్యునిగా తాము చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ, రాబోయే రోజుల్లో చేయనున్న అభివృద్ధిని తెలుపుతూ ముందుకు సాగుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటి వరకు ప్రజల ఆర్థికాభివృద్ధికి అందచేసిన సంక్షేమ పథకాలతో పాటు గ్రామంలో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పరిష్కరించిన రెవెన్యూ సమస్యలు, జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారి వివరాలు, ముఖ్యమంత్రి సహాయనిధి, గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు ఇలా అన్నింటిని ఒక ఫ్లెక్స్ బోర్డులో ఏర్పాటు చేసి సచివాలయం వద్ద ప్రజల సమక్షంలో ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ఆవిష్కరిస్తున్నారు. అదే విధంగా భవిష్యత్తులో ఆ గ్రామంలో చేపట్టబోయే అభివృద్ధి పనుల వివరాలతో పాటు ప్రజలు కోరిన మౌళిక సదుపాయాల కల్పనకు సంబంధించి బోర్డును ఏర్పాటు చేసి రాబోయే రోజుల్లో మీ గ్రామాలకు ఈ పనులు నిర్వహిస్తామని ఫ్లెక్స్ ఏర్పాటు చేసి మరీ

2

సంక్షేమ హాస్టళ్లను పరిరక్షించండి : దళిత సంఘర్షణ సమితి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సాంఘిక సంక్షేమహాస్టళ్ళుసంక్షోభంలో ఉన్నాయి. కాపాడండి జగనన్న అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు.సోమవారం నెల్లూరు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ హరినారాయణ్‌కు వినతిపత్రం అందచేసారు. స్పందించిన కలెక్టర్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొనిపోతానని తెలిపారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి కలెక్టర్ కార్యాలయం వద్ద మాట్లాడుతూ జిల్లాలో 70 సాంఘిక సంక్షేమ హాస్టళ్ళు, 12గిరిజన సంక్షేమ హాస్టళ్ళు వుంటే అందులో వసతుల కరువై కనీసం నిద్రించడానికి దుప్పట్లు కూడా లేవని, ఇప్పటి వరకు గ్లాసులు, ప్లేట్లు, ట్రంకు పెట్టెలు ఇవ్వలేదని తెలియచేసారు. బాలబాలికలకు ఇచ్చే కాస్మోటెక్ చార్జీలు తల్లుల అకౌంట్‌లో వేయడం వలన అకౌంట్‌లో సరైన డబ్బు నిల్వ లేదని వందరూపాయిలు, రూ.150 బ్యాంక్ వారు దోచుకుంటున్నారని తెలిపారు. బాలికలకు సబ్బు, చమురుకు కూడా డబ్బులు లేని పరిస్థితి ఉందని తెలిపారు. జగనన్న నాడు నేడు పథకం ద్వారా సంక్షేమ హాస్టళ్ళకు రూ. 1000 కోట్లు ఇస్తానని1000పైసలు కూడా ఇవ్వలేదన్నారు.5 సంవత్సరాల నుంచి ఒక తలుపు కాని కిటికీ కాని పెట్టలేదన్నారు. బాలికల స్నానాల గదులు కూడా తలుపులు ఊడిపోయి హీనస్థితిలో ఉన్నాయన్నారు. దోమల బెడద వలన అనేక మంది హాస్టళ్లు వదిలి వెళ్ళిపోతున్నారని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే హాస్టళ్ళను రిపేరు చేసి అన్ని వసతులు కల్పించక పోతే వచ్చే సంవత్సరం వెయ్యి మంది కూడా చేరేపరిస్థితి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోవూరు బాబు, ఇండ్ల రమణ, చింతపండు శ్రీనివాసులు, సాదు ప్రసాద్ ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధి..చేవూరు దేవకుమార్

(మొదటి పేజీ తరువాయి)

కూడా లేని రాష్ట్రంగా చెడ్డ పేరును సంతరించుకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో శవ రాజకీయాలకు తెరలేపి ముఖ్యమంత్రిగా అధికారాన్ని కైవసం చేసుకొని మంచి పరి పాలన అందించడం చేతగాలేదన్నారు. తన రాజకీయ భవిష్యత్తు వైసీపీ పార్టీకు ఆయువుపట్టుగా వున్న వైఎస్.షర్మిల తన తండ్రి ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజలతో మమేకమై వారి సాధకబాధలు అడిగి మరీ తెలుసుకుంటోందన్నారు. దీనిని ఓర్వలేక తన వైసీపీ నాయకుల చేత సోషల్ మీడియాలో సొంత చెల్లెలన్న ఇంగిత జ్ఞానం కూడా లేకుండా అత్యంత హీనంగా చవకబారు రాజకీయాలతో అనుచిత వ్యాఖ్యలు చేయించడం సరైన పద్ధతి కాదన్నారు. అలాంటి వారిపై చట్టపరమైన ఖఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చించారు..తమ పరిపాలనను చూపి ప్రజల్ని ఓట్లు అడగడం చాలా కష్టమని భావించిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజా బ్యాలెట్ కాకుండా సునాయాసంగా అధికారంలోకి వచ్చేందుకు కేవలం మిషన్ల సహాయంపై ఆధారపడి రాజకీయాలు చేయడం చాలా దుర్మార్గమని విమర్శించారు. దేశంలో మునుపెన్నడూ లేనివిధంగా కేవలం నరేంద్ర మోడీ మాత్రమే రామ మందిర నిర్మాణం చేసినట్లు కేంద్ర బీజేపీ ప్రభుత్వం రామ మందిరం పేరుతో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రజల్లో అలజడులు సృష్టిస్తుందని రామ మందిరానికి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని కేవలం మత పరమైన విభేదాలకు మాత్రమే వ్యతిరేకమని ఇప్పటికైనాప్రజ లందరూ ఆలోచించి సర్వమత సమ్మేళనమైన భారత దేశంలో ప్రజాస్వా మ్యాన్ని పరిరక్షించే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించి రాష్ట్రానికి ప్రత్యేక హోదా దేశానికి శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని ప్రజలకు మనవి చేశారు. ఈకార్య క్రమంలో నగర అధ్యక్షుడు షేక్. ఫయాజ్,ప్రధాన కార్యదర్శులు నర్రాంభాక.మోహన్, రెడ్డి.ఆరవదాసు, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రంలో ఎమ్మెల్యే మేకపాటి ముమ్మర పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

చెబుతూ విజయాభవ యాత్రను కొనసాగిస్తున్నారు. విజయాభవ యాత్రతో వైఎస్సార్సీపీ నాయకులు, కార్య కర్తలతో మంచి జోష్ వచ్చింది. దీంతో తమ గ్రామానికి వస్తున్న ఎమ్మెల్యే మేకపాటికి సాదర స్వాగతం పలికేందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ సిద్ధం చేసుకుంటున్నారు. బైక్ ర్యాలీలు, కోలాట నృత్యాలు, డప్పువాయిద్యాలతో స్వాగత కార్యక్ర మాలు, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, ప్రజ లతో ముఖాముఖి నిర్వహణ ఇలా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలందరి ఆశీర్వాదం ఎమ్మెల్యే మేకపాటికి పుష్కలంగా లభించేలా చేస్తున్నారు. మంగళవారం నుంచి మేకపాటి విజయాభవ యాత్ర పలు మండలాల్లో జరగనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తెలిపారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిన చెన్నాయపాలెం గ్రామస్తులు

(మొదటి పేజీ తరువాయి)

రోశయ్య, సన్నిబోయిన నరేంద్ర, తుళ్లూరి తిరుపతి, దద్దల రాములు, బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు మద్ది శివప్రసాద్, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో అత్యంత బాధింపబడ్డ గ్రామం చెన్నాయపాలెం అన్నారు. ఇబ్బందికర పరిస్థితులను అధిగామించాలంటే రాక్షస పాలన, దుర్మార్గపు పాలనను తరిమికొట్టాలని, అభివృద్ధి చేసే చంద్రబాబుని ముఖ్యమంత్రిగా, కావలి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని కోరారు. మన మందరం ఒక్క నెల పాటు కష్టపడితే 60 నెలలు పాటు సంతోషకరంగా జీవించవచ్చని తెలిపారు. 60 నెలలు పాటు మీకు కాపు కాసి అండగా ఉంటానని ఆశీర్వదించాలని కోరారు. శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన, పార్టీలో చేరిన వారందరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మద్ది రవి, మద్ది శివప్రసాద్, అరగల కిష్టయ్య, వట్టికాల వెంకటేశ్వర్లు, మద్ది అంజయ్య, పొన్నాటి మోహన్, మద్ది గోవిందరావు, సన్నిబోయిన నరేంద్ర, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలసిన బిజెపి నాయకులు



విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు బిజెపి పట్టణ అధ్యక్షులు ఉన్నం భాస్కర్ రావు వరప్రసాద ఉపాధ్యక్షులు మాల్యాద్రి నాయుడు రూరల్ మండల అధ్యక్షులు చల్ల వెంకట రాజా గారు జిల్లా నాయకులు మట్ల ఏడుకొండలు జగన్నాథ వైకుంఠం వి.విపాలెం అధ్య క్షులు కూచిపూడి కరుణాకర్ కందుకూరు మున్సిపాలిటీ నూతనంగా కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.మునిసిపాలిటీ పరిధిలోని పలు సమస్యలపై చర్చించారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్

విశాలాంధ్ర - మనుబోలు : మండల కేంద్రమైన మనుబోలులో పోలింగ్ కేంద్రాలను తహసిల్దార్ చిరంజీవి సోమవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఉండే వసతులపై సిబ్బందితో చర్చిం చారు. ఇటీవల నూతన సంవత్సర సందర్భంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా పోలింగ్ కేంద్రాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేం దుకు తమ వంతు కృషి చేస్తా న్నారు. మండల ప్రజలు సహకరించాలని కోరారు. ఆయనతోపాటు వీఆర్వో నాగార్జున రెడ్డి ఉన్నారు.

నగదు వసూళ్లపై విచారణ

విశాలాంధ్ర-ఉదయగిరి : ప్రధానమంత్రి విశ్వకర్మ శిక్షణ కేంద్రంలో నిర్వాహకులు నగదు వసూలు చేస్తున్నారని ఆరోప ణలు రావడంతో సోమవారం కేంద్ర ప్రభుత్వ విశ్వకర్మ డెవల ప్మెంట్ బృంద సభ్యులు స్థానిక విశ్వకర్మ శిక్షణ కేంద్రంపై విచారణ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా వార్తా పత్రికలు వచ్చిన కథనాలు పలువురు ఫిర్యాదు మేరకు పీఎం విశ్వకర్మ శిక్షణ కేంద్రంలో జరుగు తున్న ఔకతోకలపై విచారణ అధికారులకు చేసేందుకు వచ్చామని తెలిపారు. విచారణ పూర్తయిన తర్వాత అధి కారులకు అధికారులకు నివేదికలు అందిస్తామన్నారు. ఈ సమావే శంలో డిప్యూటీ డైరెక్టర్ పి మౌలి జాయింట్ డైరెక్టర్ విద్యానంద్ జిల్లా ట్రైనింగ్ అధికారి అప్పారావు పాల్గొన్నారు.

22వ తేదీన అరుణాచలం యాత్ర

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : మాఘ పౌర్ణమి సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ కందు కూరు డిపో నుండి అరుణాచల యాత్ర ఈ నెల 22వ తేదీ సాయంత్రం 8 గంటలకు కందుకూరు నుంచి అరుణా చలంకు సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరుతుందని డిపో మేనేజర్ కే. పెద్దన్న శెట్టి తెలిపారు. ఈ యాత్రలో కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం గిరిప్రదక్షిణ, విష్ణుకంచి, శివకంచి, తిరుత్తిని, మొదలగు పుణ్యక్షేత్రంలను దర్శించు కొనవచ్చునని అన్నారు. టికెట్ ఒకరికి భోజనంతో కలుపుకొని రూ. 2600 అని పేర్కొన్నారు. వివరాలకు 7382889870 సంప్రదించాలని ఆయన తెలిపారు.

హమాలీ హెడ్ లోడ్ చట్టాన్ని అమలు చేయాలి- ఏఐటియుసి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: హమాలి హెడ్ లోడ్ చట్టాన్ని అమలు చేయాలి అని ఏఐటి యుసి నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ మాట్లా డుతూ రాష్ట్రంలోని వివిధ పట్టణ కేంద్రాలలో బజార్ కోట్లు బ్రాందీ షాపులు తదితర అంగళ్లలో లోడింగ్ అన్లోడింగ్ నిర్వహించే హమాలీ కార్మికులకు దేశంలోని పలు రాష్ట్రాలలో ప్రత్యేకంగా హెడ్ లోడ్ యాక్ట్ అమలు జరుగుతుందన్నారు. మన రాష్ట్రంలో కూడా ఈ చట్టాన్ని అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఒక చట్టం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం రమణయ్య, సిహెచ్ మస్తాన్, ఈ చంద్రశేఖర్ రెడ్డి, టి నాగయ్య పాల్గొన్నారు.

అనివేటి మండప నిర్మాణానికి రూ.50001లు విరాళం

విశాలాంధ్ర కందుకూరు రూరల్ :కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు కోట్ల రూపాయలతో మొదటి దశ నిర్మాణం పూర్తయింది. 4 కోట్ల రూపాయలతో నిర్మించే అనివేటి మండపనిర్మాణానికి సోమవారం కీర్తిశేషులు గాలి కామేశ్వరరావు జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని ఇందిరాదేవి, కుమారులు గాలి వెంకట రామకృష్ణ, ధర్మపత్ని సుగుణ,వెంకటరమణ కుమార్, ధర్మపత్ని శారదాదేవి, రూ 50,001లు విరాళం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మంచిరాజు మురళీమోహన్ కు అందజేశారు. ఈ సందర్భంగా మంచిరాజు మురళి మాట్లాడుతూ శ్రీ అంకమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సహకరించిన వారికి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.

కావ్యకు శుభాకాంక్షలు తెలపడానికి తరలివస్తున్న పల్లెలు

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం లోని కొత్త సత్రం - పెద్ద పట్టపుపాలెం, చెన్నాయపాలెం - పెద్దపట్టపుపాలెం, రుద్రకోట గ్రామస్తులు ఆదివారం కావ్య క్రిష్ణారెడ్డిని కలసి శుభాకాంక్షలు తెలిపారు. బొకే, శాలువాలతో సత్కరించారు. క్రిష్ణారెడ్డి మాటా డుతూ మన ప్రాంతంలో పరిశ్రమలు రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందులో భాగంగానే రామాయపట్నం పోర్ట్, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, దామవరం ఎయిర్ పోర్ట్ కు చంద్రబాబు కృషి చేశారని తెలిపారు. యువతకు ఉపాధి స్థానికంగా లభించడానికి చంద్రబాబు విశేషంగా కృషి చేశార న్నారు. ప్రస్తుత పథకాలు కొనసాగిస్తూ, చంద్రబాబు గారు బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ పేరుతో మరిన్ని పథకాలు అందజేయనున్నారని తెలిపారు. కావలి - తుమ్మలపెంట రోడ్డు వేయలేని దుస్థితిలో ఎమ్మెల్యే ఉన్నాడన్నారు. తారు రోడ్డును మట్టి రోడ్డు చేసిన ఘనత ఎమ్మెల్యే రామిరెడ్డి కే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే అక్రమాలపై ప్రతి ఒక్కరూ దండయాత్ర చేయవలసిన సమయం వచ్చిందన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ఒక్క నెల రోజులు కష్టపడితే విజయం సాధి స్తామని తెలిపారు. నన్ను ఆశీర్వదించడానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు అని తెలిపారు. ఎమ్మెల్యే గా గెలిచిన వెంటనే మీ అందరి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తప్పకుండా తెలుగు దేశం జెండా ఎగురవేస్తామని ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమం కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి మెంబర్ రమణ, చిట్టి, పెంచలయ్య, ప్రసాద్, ఏడుకొండలు, నరసింహ, రామకృష్ణ, తాతయ్య, శ్రీను, రమణయ్య, యానాదయ్య, ఇజ్రాయిల్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

SPSR నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం పరకొండపాడు గ్రామం, ఆంధ్రప్రదేశ్ Pincode - 524113 కాపరస్తులు చిలక నాగరాజు S/o. రోశయ్యకు చెందిన పాస్‌పోర్ట్ నెం:S7086505 ది 16-1-2024 తేదిన పరకొండపాడు గ్రామం నుండి గుడ్లూరు మండలంకు జిరాక్స్ కొరకు వెళ్ళుచుండగా మార్గ మద్యలో పోయినది. మరల వెతికిన దొరకలేదు. దొరికిన యెడల పై అడ్రస్సుకు తెలుపగలరు.

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

muthoot HOUSING FINANCE

రిజిస్టర్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం : యు65922కెఎల్2010పిఎల్‌సి025624 కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణి క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, Email Id: authorised.officer@muthoot.com

అనుబంధం-4 [(నిబంధన 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 8&9 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల గడువు పూర్తయిన తర్వాత కూడా రుణగ్రహీత(లు) / హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన 8 &9తో చదివే చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు** రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

వ. నం.	ఎల్ఏఎన్/రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి పడిన మొత్తం (రూ.లలో) భవిష్యత్తు వడ్డీ వర్తించును	స్వాధీనత తేదీ
1.	లోన్ ఎక్కౌంట్ నెం.MHFLPRONLR 00000 5002970 1. మనుబోలు హరికృష్ణ, 2. మనుబోలు వజ్రమ్మ	29-నవంబరు-2023	28-నవంబరు-2023 నాటికి రూ.10,32,225.07/-	09-ఫిబ్రవరి -2024

హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా-524314, ఇందుకూరుపేట ఎస్ఆర్ఓ పరిధి, ఇందుకూరుపేట మండలం, దేవిస్‌పేట పంచాయతీ, పగవారిపాలెం, లేబూరు బిట్-2 యొక్క సర్వే నం.753, డి.నం.10-24 వద్ద ఉన్న 20 అంకణములు 160 చదరపు గజాల విస్తీర్ణపు భూమి కలిగియున్న ఆస్తి యావత్తు. హద్దులు: తూర్పు: రాజా వీధి, పడమర: వల్మేటి రామిరెడ్డి భూమి, ఉత్తరం: ములకలపల్లి షాలింరాజ్ భూమి, దక్షిణం: వీధి

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా పైన వివరించినట్లుగా డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై భవిష్యత్తు వడ్డీకి గాను **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** చార్జికి లోబడి ఉందునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 13 ఫిబ్రవరి, 2024 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సమస్యల కమీషన్ గారి కోర్టులో, విజయవాడలో
F.A.No. 600 of 2023 IN C.C.No 28 of 2022
(శ్రీ పొట్టిశ్రీరాములు జిల్లా వినియోగదారుల ఫోరమ్ నెల్లూరు వారి ఫైలు)

మధ్య:
ది మేనేజర్ ఐసిఐసిఐ లాంబోర్డ్ జెనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మరియు ఇతరులు ...అప్పిలెంట్/ఆపోజిట్ పార్టీస్
అండ్
అసోది భారతి ..... రెస్పాండెంట్/కంప్లైనెంట్

నోటీసు

టూ:
రెస్పాండెంట్/కంప్లైంట్: అసోది భారతి, భర్త: ఎ. వెంకట వీరా రెడ్డి, ఫ్లాట్ నెం.12, టీచర్స్ కాలనీ, ముసునూరి గ్రామం, కావలి తాలూక, శ్రీ పొట్టిశ్రీ రాములు నెల్లూరు జిల్లా, ఎ.పి - 524201.

పై నెంబర్ ఎఫ్.ఎలో రెస్పాండెంట్/కంప్లైనెంట్ అయిన మీకు పై స్టేట్ కమీషనర్/శ్రీకోర్టు ద్వారాను, రిజిష్టర్ పోస్టు ద్వారాను నోటీసులు పంపినసూ మీకు ముట్టనందున ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసు చేయవలసిందిగా పైకోర్టు/ స్టేట్‌కమీషనర్ వారు ఆర్డరు వేస్తూ ది. 04.03.2024కి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉ॥గం॥10-30ని॥లకు మీరు స్వయంగాగానీ లేకా మీ అడ్వకేటు ద్వారా గాని పై కమీషన్ వారి ఎదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనియెడల సదరు అప్పీలును మీపరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 04.03.2024

యు. అవినాష్
అప్పిలెంట్/అపోజిట్ పార్టీస్ తరపు న్యాయవాది
విజయవాడ. సెల్: 7729809921

అధికారులులేని స్పందనకార్యక్రమం ఎందుకు?-కోఅప్షన్ సభ్యులు

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు మం డల పరిషత్ కార్యాలయంలో జగన న్న స్పందన కార్యక్రమం అధి కారులు లెకుండా స్పందన కార్యక్రమం నిర్వ హిస్తున్నా రని రాపూరు మండల కోఅప్షన్ సభ్యులు సయ్యద్ సయిాద్ ప్రశ్నించారు ఈ సందర్భంగా సయ్యద్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజలు సమస్యల కోసం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమం లో అన్ని శాఖల అధికారులు పాల్గో నవలసి వుండగా నల్గురు (4)అధికారులు మాత్రమే స్పందన కార్య క్రమానికి హాజరై మిగతావారు గైర్హాజరు పట్ల తన అవేదన వ్యక్తం చేసారు,

ఓటర్ల జాబితాలో సవరణలు చేపట్టండి

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఇటీవల విడుదల చేసిన ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓటర్లు, గ్రామం నుండి వలస వెళ్లిపోయిన వారి ఓట్లు జాబితాలో వచ్చాయని, అలాగే ఒకే కుటుం బానికి చెందిన ఓట్లు వివిధ వార్డుల్లో ఉన్నాయని, ఓటర్ల జాబితాను సవరించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు సోమవారం ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయం వినతిపత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ల జాబితాలో మొత్తం చాలా వరకు మసకగా ఉండి ఓటర్ల ఫోటోలు కూడా సరిగా కనిపించడం లేదని, చనిపోయిన వారి ఓట్లు, శాశ్వతంగా గ్రామం వదలి వెళ్లిపోయిన వారి ఓట్లు అలాగే ఉన్నాయని అన్నారు. వీటన్నంటిని ప రిశీలించి సవరించి సరైన ఓటర్ల జాబితా వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్ షేక్ ఖాదర్ బాష, మాజీ తెలుగుయువత అధ్యక్షుడు సీహెచ్ తిరుపతినాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సీహెచ్ సురేష్, వడ్డె సంఘం సాధికార సమితి అధ్యక్షుడు పల్లా మాల్యాద్రిలు ఉన్నారు.

ప్రాథమిక పాఠశాలను తనిఖీచేసిన ఎంపీడీఓ

విశాలాంధ్ర -మర్రిపాడు : మండల పరిధిలోని చాబోలు ప్రాథమిక పాఠశాలను ఎంఈఓలు నజీర్, ధనలక్ష్మి ఎంపీడీవో మనోహర్ రాజ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశా రు. ఈ సందర్భంగా పాఠశాల రికా ర్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్కూల్లో అందుతున్న విద్యతోపాటు, మధ్యాహ్న భోజనంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు గ్రామస్తులతో సమావేశం అయ్యారు. ఎస్సీ కాలనీలో పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ పాఠశాల భవనాన్ని గ్రామస్తులు ఇటీవల కూల్చేసి ఖాళీగా ఉన్న మరో భవనంలోకి విద్యార్థులకు మార్చారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఆ స్థలంలో ఓ గుడి కడుతున్నారని సమాచారం తెలుసుకొని ఆ స్థలాన్ని పరిశీలించారు.

జమ్మలపాలెంలో మొదలైన వైసిపి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-జలదంకి : మం డలంలోని జమ్మలపాలెం గ్రామంలో సోమవారం వైఎస్ ఆర్సిపి ఉదయగిరి నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. జమ్మలపాలెం ప్రధాన గ్రామం లోని మహాలక్ష్మమ్మ దేవాలయం, పోలేరమ్మ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. చర్చిలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థ నలు నిర్వహించి రాజగోపాల్ రెడ్డి ని దీవించారు. గ్రామంలో సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, సర్పంచ్ బుర్రి శ్రీ వేణి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జగనన్నతోనే సంక్షేమ పథకాలు సాధ్యమని, కులమతాలకు పార్టీ లకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న సీఎం జగన్ అన్నారు. ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థిగా తాను ఎన్నికల బరిలో నిలిచానని ఆశీర్వ దించి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో జలదంకి మండల ప్రజలు తమ కుటుంబం పై చూపిస్తున్న అభిమానాన్ని ఎన్నటికీ మరిచిపోమన్నారు.మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మేకపాటి రాజ గోపాల్రెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.ఉదయగిరి నియోజకవర్గ పార్టీ పరిశీల కులు కొడవలూరు ధనుంజయ రెడ్డి, యువ నేత మేకపాటి అభినవరెడ్డి, దుత్తలూరు జెఎస్ఆర్ ఫౌండేషన్ జయసింహారెడ్డి, జలదంకి జడ్పిటిసి శివ లీలమ్మ, జిల్లా ప్రచార కార్యదర్శి మదన్మోహన్ రెడ్డి, కలిగిరి జడ్పిటిసి పాలూరు మాల్యాద్రి రెడ్డి, వింజమూరు జడ్పిటిసి గణపం బాలకృష్ణారెడ్డి, కొండాపురం పార్టీ కన్వీనర్ చిలిమి రవీంద్ర, ఎక్స్ కన్వీనర్ రాజా నాయుడు, ఎంపీపీ బొడ్డు మాధవరెడ్డి, కలిగిరి పార్టీ కన్వీనర్ కాటన్ రవీంద్రారెడ్డి, వింజమూరు కన్వీనర్ శ్రీనివాసు లురెడ్డి, ప్రచార కార్యదర్శి అంకినపల్లి నరసింహారెడ్డి, జిల్లా రైతు విభాగ జనరల్ సెక్రటరీ రావి ప్రసాద్ నాయుడు, జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ దామెర్ల దేవదాసు, సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, సర్పంచ్ లు తమ్మినేని సతీష్ బాబు, బోడి మల్ల కృష్ణారెడ్డి, నాయకులు సురే శేషారెడ్డి, పసుపులేటి ప్రసాద్, గుమ్మిడి రమేష్ కాకాని మహదేవయ్య, వట్టికాల బాలయ్య, కోర్సు పార్టీ రామిరెడ్డి ,దేవరపల్లి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

విష్ణు తేజ ఆధ్వర్యంలో టీడీపీలో భారీ చేరికలు

విశాలాంధ్ర - కావలి : బీజేవైఎం రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు, కావలి రూరల్ మండలం సర్వాయపాలెం కు చెందిన కేతిరెడ్డి విష్ణు తేజ రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో నాయకులు సోమవారం తెలుగుదేశం పార్టీ లో చేరారు. కావలి పట్టణంలోని ఐదు లాంతర్ల సెంటర్ వద్ద నుండి పెద్ద ఎత్తున అనుచరులు, అభిమానులతో విష్ణు తేజ భారీ బైక్ ర్యాలీ చేపట్టి తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.. కావలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి విష్ణు తేజ రెడ్డిని పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అలాగే ఆయన అనుచరులు చేజర్ల స్వప్న, పొన్నగంటి బాలాజీ, షేక్ మస్తాన్ వలి, షేక్ నాజర్, కడిమిళ్ల నిఖిల్ సాయి, సూరగాని కళ్యాణ్ రామ్, సూరగాని ప్రశాంత్, శెట్టిపల్లి వెంకటరమణయ్య, శెట్టిపల్లి సుధాకర్, తదితరులకు పార్టీ కండువాలు కప్పిన కావ్య క్రిష్ణారెడ్డి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో అందరికీ సముచితస్థానం కనిపిస్తామని క్రిష్ణారెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రశాంతమైన కావలిలో బెదిరింపులు, దాడులు ఎక్కువయ్యాయని, ఎమ్మెల్యే అరాచక పాలనకు తెరదించాలని అన్నారు. కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యకర్తలకు అండగా క్రిష్ణారెడ్డి ఉంటాడని తెలిపారు. కావలి గంజాయి కి కేంద్రంగా తయారు అయినదని, కావలి ని కాపాడుకోవలసిన బాధ్యత యువత పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, ఉప్పాల వెంకయ్య, ఎంపిటిసి శ్రీను, సర్వాయపాలెం నాయకులు వెంకట రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులను పరామర్శించిన కురుగొండ్ల

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రాపూరు స్థానికులు తెలుగుదేశం తిరుపతి పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ముక్తార్ అనారోగ్యంతో బాధపడుతున్న షేక్ ముక్తార్ని వారి నివాసంలో వెళ్లి వారి అరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వెంకట గిరి నియోజకవర్గ ఇంచార్జ్ కురుగొండ్ల రామకృష్ణ పరామర్శించారు. వీరితో పాటు మండల తెలుగు దేశం అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి, క్లస్టర్ ఇంఛార్జీలు కొండ్లపూడి రాఘవ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ, రాపూరు పంచాయితీ అధ్యక్షులు ఏదోటి కొటేశ్వర రావు,జనేసన మండ వీర మహిళా అధ్యక్షురాలు కొండాపురం కస్తూరి, టిడిపి మండల ఉపాధ్యక్షులు ఖాజా మోహిద్దీన్, పంచాయితీ నాయకులు డాక్టర్ వేణుగోపాల్, నాయకులు పరందమారెడ్డి, పాపయ్య, సాయి, గౌస్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

ఓటమి భయంతో వైసీపీనేతల చీప్ ట్రిక్స్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఎన్ని కుట్రలుచేసినానారాయణ గెలుపును ఆపలేరుఅండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పూర్తి కావాలన్నా, నెల్లూరు నగరానికి దోమల బాధ నుంచి విముక్తికలగాలన్నా టీడీపీతోనే సాధ్యం. ఎన్నికల ప్రచారం సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వచ్చే ఎన్నికల్లో డాక్టర్ పొంగూరు నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ నెల్లూరుసిటీలోని 11వ డివిజన్ గొడేట్టి నాగేంద్ర ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి సింగల్ డిజిట్ కూడా రాదునెల్లూరును స్మార్ట్ సిటీ చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ సైకిల్గుర్తుకు ఓటు వేసి నారాయణను ఎమ్మెల్యేగా ఆశీర్వదిం చాలి. ఈ కార్యక్రమంలొ వేణు, చికోలు నారాయణ, సునీల్ రెడ్డి, పురం రాంకీ, మొహిద్, రాజి తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం సతీష్ రెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : విద్యార్థి యువతకు ఆదర్శం కేంద్ర రక్షణ శాఖ ముఖ్య సలహాదారు గంద్ర సతీష్ రెడ్డి అని మేయర్ స్రవంతి జయవర్ధన్ పేర్కొన్నారు. డిఆర్డిఓ మాజీ చైర్మన్, కేంద్ర రక్షణ శాఖ ముఖ్య సలహాదారు సతీష్ రెడ్డి సోమవారం నెల్లూరుకు విచ్చేశారు. ఆయనను మేయర్ స్రవంతి జయవర్ధన్ దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. సతీష్ రెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా నగరంలో జరుగుతున్న అభివృద్ధి పథకాల గురించి మేయర్ దంపతులు సతీష్ రెడ్డికి వివరించారు.

నేడు మర్రిపాడులో విజయీభవ యాత్ర

విశాలాంధ్ర -మర్రిపాడు : మం డల కేంద్రమైన మర్రిపాడులో మంగళవారం విజయీభవ యాత్ర జరుగుతుందని ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి పాల్గొంటారని వైసీపీ మాజీ కన్వీ నర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, భీమవరం సోసైటీ అధ్యక్షులు సోమల మాధవరెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమంలో భాగంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు(సీసీ రోడ్లు) శంకుస్థాపనలు, సచివాలయ ,ఆర్.బి.కె, మిల్క్ సెంటర్ భవన ప్రారంభోత్సవాలు చేస్తారని పేర్కొన్నారు.మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా వైకాపా జాయింట్ సెక్రటరీగా పార్థు నియామకం

విశాలాంధ్ర - మనుబోలు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు డాక్టర్ శ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డి ఆశీస్సులతో సర్వేపల్లి నియోజకవర్గంలోని మను బోలు మండలం మనుబోలు గ్రామా నికి చెందిన యువ నాయకుడు గురు వింద పూడి పార్థుకు జిల్లా వైఎస్ ఆర్సిపి బీసీ సెల్ జాయింట్ సెక్రట రీగా నియమించినందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు. మంత్రి అడుగుజాడల్లో నడుస్తూ మంత్రి ఆశీస్సులతో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని వైసీపీ శ్రేణులు కోరాయి. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో పార్థు మాట్లాడుతూ తమపై నమ్మకంతో పదవి కేటాయించిన మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కు ధన్యవాదాలు తెలుపుతూ పదవికి వన్నె తెచ్చే విధంగా నడుచుకుంటానని తెలిపారు. అంతేకాకుండా పార్టీ బలోపేతానికి పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు.పదవి రావడానికి కృషి చేసిన వైసీపి నేతలకు కృతజ్ఞత తెలిపారు.

మేజర్ పంచాయతీ సమస్యలపై అర్జీల వెల్లువ

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీలలోని పలు వార్డు లలో సమస్యలు తెలియజేసిన ప్రజలు,2వ వార్డులో రిటైర్డ్ టీచర్ షేక్ ఇబ్రహీం ప్రాథమిక పాఠశాల పరి సర ప్రాంతాల్లో రోడ్డు సక్రమంగా లేక పోవడం,మురికి నీరు పాఠశాల చుట్టు నిలుచుండి పోవడంతో పిల్లలు చాల ఇబ్బంది పడుతున్నారని, మంచి నీటి పైపులు కూడా మురికి కాలు వలోనె వుండడంతో మంచినీరు కలుషితమై అనారోగ్యానికి గురవు తున్నారన్నారు. కాలువలు,రోడ్లు మరమ త్తులు చెయించి అరోగ్య రక్షణ క ల్పించాలని స్పందనలో వినతి పత్రం అందజేశామని తెలియజేసారు,కడి యాల పాళెంలో సమయపాలన లే కుండా విద్యుత్ అంతరాయం కలు గుతుందని,కోతల రాత్రులు దోమల దాడికి తట్టుకోలేక జాగారం చెయ వ లసి వస్తుందని, పిల్లలు అస్వస్థత కు గురవు తున్నారని, విధ్యుత్ అంతరా యం కలిగి కుండా వుం డేలా చెయాలని వినతి పత్రం అందజేశామని స య్యద్ ఖాదర్ భాషా తెలియ జెసారు, 6వ వార్డు సభ్యు రాలు సయ్యద్ అంటున్న 6వ వార్డు పరిధిలో మురికి కాలువలు లేక మురికి నీరు రోడ్డు పై ప్రవహించడం అనీళ్ళలోనె నడ వేయడానికి పాదచారులు ఇబ్బంది పడుతున్నారని, సైడు కాలువలు నిర్మించాలని వినతి పత్రం సమర్పించామని సయ్యద్ అపన్న తెలియజె సారు.మండల పరిషత్ సూపర్ డెం ట్ కు వినతి పత్రాలు అందజేసారు.

స్పందన సమస్యలను సత్వరమే పరిష్కరించండి
– అదనపు కమిషనర్ శర్మద ఆదేశం

విశాలాంధ్ర– నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగర కార్పొరేషన్ కార్యాలయంలో డాక్టర్ ఏ.పి.జె అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. అదనపు కమిషనర్ శర్మద పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ స్పందన వేదికలో అందుకున్న సమస్యలకు సత్వరమే పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. విభాగాల వారీగా రెవెన్యూ -4, ఇంజనీరింగ్ - 9, ప్లానింగ్ - 6, హౌసింగ్ - 5, హెల్త్ - 2 మొత్తం 26 వినతులను స్పందనలో అందుకున్నారు. అందుకున్న వినతులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని సూచించారు.స్పందన వేదికలో నగర పాలక సంస్థ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సొంత భవనంలోకి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం
ప్రారంభించిన డిఐజి కిరణ్ కుమార్

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : నెల్లూరు స్టోన్ హౌస్ పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సేవలు ఇకపై సొంత భవనం నుంచి కొనసాగుతాయని డీఐజీ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. స్టోన్ హౌస్ పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం బాలాజీ నగర్ లో ఉండేది. అక్కడ ఉన్న కార్యాలయానికి స్టోన్ హౌస్ పేట రేబాల వీధిలోని జిల్లా గ్రంథాలయం సమీపాన ఉన్న రెండు భవనాలను ప్రభుత్వం కేటాయించింది. దీంతో స్టోన్ హౌస్ పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సోమవారం రేబాల వీధిలోని జిల్లా గ్రంథాలయం సమీపంలో ఉన్న భవనాల్లో ప్రారంభించారు. డీఐజీ కిరణ్ కుమార్ పాల్గొని నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యాలయ పరిసరాలను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ స్టోన్ హౌస్ పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సేవలు ఇకపై నూతనంగా ప్రారంభించిన భవనం నుంచే కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రార్ బాల ఆంజనేయులు, ఆడిట్ అండ్ మార్కెట్ వాల్యూ జిల్లా రిజిస్ట్రార్ హరి వర్మ, స్టోన్ హౌస్ పేట సబ్ రిజిస్టార్ ఉన్నం శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది లోకేష్, శ్రీనివాసులు, అజయ్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట కౌన్సిలర్ నిరసన

విశాలాంధ్ర-ఆత్మకూరు : తాను అడిగిన సమాచారం మున్సిపల్ అధికారులు ఇవ్వలేదంటూ ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట సోమవారం 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఖర్చుల వివరాలను తెలపాలని అనేక సార్లు అధికారులకు కోరడం జరిగిందని, మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కూడా ప్రశ్నించడం జరిగిందని అన్నారు. సమాచారహక్కు చట్టం ద్వారా వివరాలు తెలిపాలని కోరినప్పటికి ఇంత వరకు అధికారులు ఎలాంటి వివరాలు తెలియచేయలేదని తెలిపారు. కౌన్సిలర్ నిరసనతో మున్సిపల్ కమిషనర్ ఫేక్ ఫజులుల్లా వివరణ ఇస్తూ తాను విధుల్లో చేరి వారం రోజులే అయిందని, మరో వారం రోజుల్లో తప్పక సమాచారం అందిస్తామని తెలిపారు.

బీజేపీలో చేరిన గిలకపాడు సర్పంచ్ కేతా

విశాలాంధ్ర -రాపూరు : మండలంలోని గిలకపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ కేతా అమర్నాథ్ రెడ్డి సోమవారం వేంకటగిరి నియోజక వర్గ బిజెపి ఇన్చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు అద్వ ర్యంలో విజయ వాడాలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురంధేశ్వరి సమక్షంలో వైఎస్సార్ సిపిని వీడి గిలక పాడు సర్పంచ్ కేతా అమర్నాథ్ రెడ్డి భారతీయ జనతాపార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

వచ్చే ఎన్నికల్లో వైసీపీకి సింగల్ డిజిట్ కూడా రాదు
టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి విమర్శ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : 13వడివిజన్లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి. వైసిపి చేయించే దాడులతో నారాయణ వాళ్ళ ఇంట్లో ఉండే కుక్క కూడా భయపడదు రాజకీయ కోణంలోనేపొంగూరు నారాయణ మెడికల్ కాలేజ్ పైఆయననివాసంలో దాడులు జరిగాయి.వైసీపీని ఓటమి భయం వెంటాడుతూ ఉండడంతో.. తాడేపల్లి ప్యాలెస్ లో వణుకు స్టార్ట్ అయింది జనసేన తెలుగుదేశం సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . ఆగ్రహం వ్యక్తం చేశారు.. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం లో భాగంగా ఆయన 13 వ డివిజన్లలో పర్యటించారు. ఓటమి భయంతోనే నారాయణ మెడికల్ కాలేజ్ తో పాటు ఆయన క్యాంపు కార్యాలయంలో డ్రగ్ అధికారులు తనిఖీలు నిర్వహించారని విమర్శించారు.. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సింగల్ డిజిట్ సీట్లు కూడా రావని జోస్యం చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన : డిప్యూటీ కమిషనర్ చెన్నుడు

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : "వికసిత భారత సంకల్పం యాత్ర" కార్యక్రమంలో భాగంగా ముందుగా వికసిత భారత్ సంకల్ప యాత్రా ప్రతిజ్ఞను చదివి, అందరి చేత ప్రతిజ్ఞ చేయించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హత వున్న ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తింపజేయాలని, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు నగరపాలక సచివాలయం సిబ్బందికి సూచించారు. సోమవారం ఉదయం స్థానిక ఏ.సి. నగర్, మల్లెల సంజీవయ్య మున్సిపల్ పాఠశాల సమీపంలో, మధ్యాహ్నం స్థానిక హరనాథపురం సెంటర్ సమీపంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ప్రచార వాహనం, శిబిరాల ద్వారా అవగాహనా క్యాంపులను నిర్వహించారు. క్యాంపులలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం, అవగాహన, మెడికల్ క్యాంపులు, అర్హులైన వారికి రిజిస్ట్రేషన్, ఆధార్ అప్డేట్, పి.ఎమ్ స్వనిధి పథకం, ముద్ర లోన్, బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలు , తదితర అంశాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. కేంద్ర సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు తమ వ్యక్తిగత అనుభవాలను క్యాంపుల ద్వారా పంచుకున్నారని వెల్లడించారు. స్వాగత కమిటీ, ఉత్సవ కమిటీ, కల్చరల్ కమిటీలను ఏర్పాటు చేసి ఆయా బృందాల ఆధ్వర్యంలో శిబిరాలను ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై పరిపూర్ణమైన అవగాహన కల్పించి, అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ కమిషనర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, ఇరిగెంద్ర బాబు, ప్రవీణ్ రెడ్డి, రవిశంకర్, అసిస్టెంట్ డైరెక్టర్ హార్టికల్చర్ కె.ప్రదీప్ కుమార్, ఐ.సి.డీ.ఎస్.సూపర్వైజర్ సూర్యకుమారి, నగర పాలక, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిల వసూళ్లపై అధికారులు దృష్టిపెట్టండి :సూపరింటెండింగ్ ఇంజనీర్ విజయన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : విద్యుత్ బకాయిల వసూళ్లపై అధికారులు దృష్టిపెట్టాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ విజయన్ సూచించారు. విద్యుత్ భవన్లోని తన కార్యాలయం నందు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ మాట్లాడుతూ విద్యుత్ బకాయిలవసూళ్లపై అధికారులు సిబ్బంది దృష్టిసారించాలన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వినియోగదారులకునాణ్యమైన విద్యుత్ అందించేందుకు అవసరమైన ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్ఫార్మర్స్ ను బిగించాలన్నారు, పగటి పూట వీధి దీపాలు వెలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యుత్ వృధాను అరికట్టడం ప్రతి ఒక్కరు బాధ్యత అని తెలిపారు . విద్యుత్తు కొనుగోలుకు మన కంపెనీ ముందుగా డబ్బులు చెల్లించితేనే మనకు విద్యుత్ వస్తుందని కావున ప్రతి ఒక్కరు దీనిని దృష్టిలో పెట్టుకొని బకాయిలు వసూళ్లను వేగం పెంచాలని కోరారు. ఎక్కడైనా వాలిపోయిన స్తంభాలు ఉంటే గుర్తించి వాటిని సరిచేయాలని తెలిపారు. సిబ్బంది పనితీరు మెరుగ్గా ఉండాలనితెలిపారు. వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను అధికారులుసిబ్బంది వెంటనే స్పందించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు విద్యుత్ బిల్లులపై వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ సందర్భంగా మరొక ముఖ్య విషయం జాతీయస్థాయిలో మన ఏపీ ఎస్పీడీసీఎల్కు విద్యుత్ వినియోగదారులకు అందించే సేవలో ఏ గ్రేడ్ సాధించిందని తెలిపారు. విశ్వసనీయత ,కార్యాచరణ, మీటరింగ్, బిల్లింగ్ వసూలు, తప్పులు సరిదిద్దడం, కనెక్షన్లు ఇతర సర్వీసులు ఫిర్యాదుల పరిష్కారంలో జాతీయస్థాయిలో మన దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏ గ్రేడ్ సాధించడం చాలా శుభ పరిమాణం అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఉద్యోగస్థులందరికి శుభాకాంక్షలు తెలియచేశారు.

సీఎంగా జగన్,రూరల్ ఎమ్మెల్యేగా ఆదాల లక్ష్యంగా సమిష్టి కృషి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రూరల్లో అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాలకు కేరాఫ్ వ్యక్తులను తరిమి కొడదాం అదే లక్ష్యంగా చేయి చేయి కలిపి ముందుకు నడుద్దాం అభివృద్ధి లక్ష్యంగా ఆత్మస్థైర్యంతో నెల్లూరు రూరల్ లో వైసీపీ జెండాను ఎగురు వేద్దాం రూరల్ వైసిపి కార్యకర్తలు నినాదం అని విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి అన్నారు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ వైసీపీస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం సోమవారం ఎంపీ ఆదాల కార్యాలయంలో జరిగింది. ఈ ఆత్మీయ సమావేశానికి నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయ వర్ధన్, మాజీ డిసిసిబి చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వైవి రామిరెడ్డి, నెల్లూరు నగర వైసిపి అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచలరెడ్డి, తదితరులతోపాటు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జీలు, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో ఆదాల గెలుపే లక్ష్యంగా కలసికట్టుగా పనిచేస్తాం అని ఏక తీర్మానం చేయడం జరిగింది. నేటి నుంచి ఎన్నికలు అయ్యేంతవరకు ప్రతి వైఎస్ఆర్సిపి కార్యకర్త, నాయకులు, అభిమానులు కలసి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని రూరల్ శాసనసభ్యుడిగాలి అత్య ధిక మెజారిటీతో గెలిపించి సీఎం వైయస్ జగన్కు కానుకగా ఇవ్వాలని తీర్మానించారు. ఆదాల గెలుపే లక్ష్యంగా సమిష్టిగా పనిచేయాలని కార్యకర్తలందరు పిలుపునిచ్చారు.

టీడీపీలో చేరిన రుద్రకోట వైసీపీ నేతలు

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం రుద్రకోటకు చెందిన పలువురు నేతలు వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదివారం రాత్రి కావలి టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముక్కు గోపాల్ ఆధ్వర్యంలో రుద్రకోటకు చెందిన పురిమిట్ల సింహాద్రి, ఎలితేటి సుధాకర్, ధన్యాసి ఏడుకొండల ప్రసాద్, ధన్యాసి జనార్ధన్ రావు, ముక్కు దాసు, ముక్కు లక్ష్మయ్య, తదితర నేతలు పార్టీలో చేరారు. కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కావ్య క్రిష్ణారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీ లోకి సాధరంగా ఆహ్వానించారు. స్థానిక ఎమ్మెల్యే పై ఉన్న వ్యతిరేకత, నా పై ఉన్న నమ్మకంతో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే మాయమాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం అని తప్పక అభివృద్ధి చేసి చూపుతానని ఆయన అన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర నెల్లూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్మీడియట్ చదివి, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు సిటీ, ఆత్మకూరు రూరల్ . కావలి రూరల్, దుత్తలూరు, వింజమూరు, సీతారామపురం, కొండాపురం, కలిగిరి, దగదర్తి, అల్లూరు, విడవలూరు, కొడవలూరు, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, ఇందుకూరుపేట, పొదలకూరు, కలువాయి, సైదాపురం, వెంకటాచలం, అనంతసాగరం, సంగం, ఎ.ఎస్.పేట, చేజర్ల,
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబర్లు: 8074872332